నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 06 నవంబర్ 2024 : పేజీలు 8

## ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు : ఎమ్మార్వో



బద్వేల్, మేజర్‌న్యూస్ : ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మా ణాలు కట్టిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని బద్వేల్ ఎమ్మార్వో భాస్కర్ రాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వివరా ల్లోకెళితే బద్వేల్ మండలం సి కొత్త పల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 51/3లో 1ఎకరా 43 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కమ్యూనిస్టు పార్టీ కి చెందిన సిపిఐ పార్టీ వారు ఆక్ర మించుకొనిసుమారు 500 గుడిసెలను అక్రమంగా వేశారని అంతే కా కుండా గత నెలలో అధికారుల అనుమతి లేకుండా బోరు వేసి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకొని వినియోగించుకుంటా రని సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందిని పిలిపించి అక్రమంగా తీసుకున్న విద్యుత్ కనెక్షన్ తొలగించామని ఎవరైనా కానీ సంబంధిత అధికారుల అనుమతిలేకుండాప్రభుత్వస్థలాలలోనిర్మాణాలు చేపట్టి చట్ట వ్యతిరేక పనులు పాల్పడితే వారిపై సివిల్/ క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు.

# ఓటిపి చెప్పు... గ్యాస్ బండ పట్టు...!



బద్వేల్, మేజర్‌న్యూస్ : ఓటిపి చెబితేనే గ్యాస్ బండ పట్టు అని నిర్వాహకులు విని యోగదారులకు తెలపడంతో దిక్కుతోచని స్థితిలో అయోమయంలో ఉన్నారు. వినియోగదారులు ఈ విషయంపై సూ ర్య ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో ఆన్లైన్ ద్వారా గ్యాస్ కోసం బుకింగ్ చేసుకునే వెంటనే నిర్వాహకులు ఆటోల ద్వారా గ్యాస్ పంపిణీ చేసేవారని ప్రస్తుతం అలా కాకుండా ఓటిపి వస్తేనే గ్యాస్ ఇస్తామని లేకుంటే ఇవ్వలేమని చెప్పడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో వినియోగదారులు అల్లాడుతున్నారు. కూటమి భాగంలో ఏర్పాటు అయినా ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గ్యాస్‌కు సంబంధించి ఓటిపి పద్ధతి ద్వారా విని యోగదారులకు ఇబ్బందులకు గురిచే స్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గృహంలో గ్యాస్ అయిపోయిందని నిర్వాహకులకు తెలిపితే వెంటనే నిర్వాహకులు తమ సిబ్బం ది వచ్చి ఆన్లైన్లో బుకింగ్ బుక్ చేసి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందుల గురిచేయకుండా గ్యాస్ పంపిణీ చేసేవారని కానీ ప్రస్తుతం గ్యాస్ పంపిణీ చేయాలంటే ఓటీపీ వస్తేనే అంద జేస్తున్నారని ఒకవేళ సర్వర్ పనిచేయకుంటే గ్యాస్ కోసం రోజుల తరబడి ఎదురు చూడ వల సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్యాస్ ఏజెన్సీ పరిధిలో చుట్టుపక్కల గ్రామాలకు 8లో

# కడప అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పిలుపు





కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కూటమి నేతలు కృషి చేయాలని తొలిసారి జిల్లాకు వచ్చిన మంత్రి సవిత అన్నారు మంగళవారం కడప మంత్రికి తెలుగు తమ్ముళ్ళు ఘన స్వాగతం పలికారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనను ఐక్యంగా పోరాడి చమరగీతం పాడామని, అదే స్పూర్తితో, సమన్వయం తో కడప జిల్లా అభివృద్ధికి కృషిచేద్దామని కూటమి నేతలకు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపు నిచ్చారు. ఇన్చార్జి మంత్రి హెూదాలో కడప జిల్లాలో మంత్రి సవిత తొలిసారిగా పర్యటించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వ హించారు. గడచిన కూటమి గెలుపు కోసం ఐక్యంగా పనిచేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి సమన్వయంతో పనిచేద్దామని పిలుపు నిచ్చారు. కడప ఇన్చార్జి మంత్రిగా పనిచేసే అవకాశం సీఎం చంద్ర బాబు నాయుడు, మంత్రి లోకేశ్ కల్పించారన్నారు. జిల్లాలో ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇకపై జిల్లా పర్యట నకు తరుచూ రానున్నట్లు తెలిపారు. సమన్వనయ భేటీ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులతో పాటు బీజేపీ, జనసేన నాయ కులతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. నియోజక వర్గాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2019–24లో జగన్ అరాచక పాలనపై కూటమి నాయకులు సాగించిన పోరాటం స్ఫూర్తిదాయక మన్నారు. ఉచిత ఇసుక పథకాన్ని, మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు అందజేసే పథకాలను ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నిరుద్యోగ వేద పండితులకు నెలకు రూ.3 వేలు సంభావనా రూపంలో నిరుద్యోగ భృతి అందజేయాలని కూడా ఇటీవల జీవో జారీ చేశారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కాలరు ఎగరేసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అర్హులందరికీ పై పథకాలు వర్తించేలా సమన్వయంతో కూటమి నాయకులు కలిసి పనిచేయాలని మంత్రి సవిత సూచించారు. మంత్రి దృష్టికి సమస్యలు చిట్టా.. గత అయిదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై 8లో

# గెలిచే సీటు ఓడగొట్టుకొని మొదటి స్థానం ఎలా?

## టిడిపి నాయకులను నిలదీసిన గన్నె సుబ్బ నరసయ్య
## గెలిచే సీటును ఓడ గొట్టారంటూ ఆగ్రహం
## సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో ఎలా నిలపగలం అంటూ విమర్శలు




రాజంపేట, మేజర్ న్యూస్ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలవా ల్సిన రాజంపేట అసెంబ్లీ సీటును చేజేతుల పోగొట్టుకొని ఇప్పుడు రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదులో రాజంపేట అగ్రస్థానంలో నిలపాలని మాట్లాడడం పట్ల రాజం పేట రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తూ టిడిపి నాయ కులను నిలదీశారు. మంగళవారం రాజంపేటలో టిడిపి సభ్యత్వ కార్యక్రమం మంగళవారం రాజంపేట టీడీపీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి క్రియాశీలక కార్యకర్తల సభ్యత నమోదు కార్యక్రమం పునరుద్ధరణ, కొత్త సభ్యత్వ నమోదు చేపట్టారు, అలాగే కార్యక్రమం చివరిలో టిడిపి మండల అధ్యక్షుడు గన్నే. సుబ్బ నరసయ్య టిడిపి నాయకులను నిలదీశారు. ఈరోజు రాజంపేటలో పార్టీ గెలవక 4లో

### కేడర్ గైర్హాజరు దేనికి నిదర్శనం :

రాజంపేటలో మంగళవారం జరిగిన సభ్యత నమోదు కార్య క్రమంలో మెజారిటీ టిడిపి కేడర్ గైర్హాజర్ కావడం నిన్న, మొన్న పార్టీలోకి వచ్చిన వారే అధికంగా హాజరు కావడం దేనికి నిదర్శనమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇది నాయకుల మీద కోపమా? లేక పార్టీపైన అనాసక్తా? లేక గత ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక దూరంగా ఉండటమా? లేదంటే పాత కేడర్‌ను కాదని కొత్త కేడర్ (వైసిపి)ని ప్రోత్సహించడమా? అనేది అర్థం కావడం లేదు కానీ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాత్రం పాల్గొనేందుకు ఒకరి ద్దరు తప్ప కేడర్లు ఆసక్తి చూపలేదని పలువురు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. మరి అది ఎవరి లోపమో తెలియదు కానీ, మంగళవారం జరిగిన సమావేశం మాత్రం గత వైఫల్యాలను ఎత్తి చూపడం తప్ప సభ్యత్వ నమోదు కోసం ఏర్పాటు చేసినట్లుగా కనిపించలేదని పలువురు చర్చించుకుంటున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం అటుంచితే కేడర్‌పై నాయకుడు పట్టు కోల్పో తున్నారనే విషయం స్పష్టంగా అర్తమవుతోంది. మరి కార్యకర్తలు నాయకులకు దూరంగా జరుగుతున్నారా, లేక నాయకత్వంపై నమ్మకం సన్న గిల్లుతోందా తెలియదు కానీ సమావేశంలో తెలుగు తమ్ముళ్లే అందరి ముందు నాయకులను నిలదీయడం చూస్తుంటే భవిష్యత్తులో రాజం పేట టిడిపిని బలోపేతం చేసేందుకు సరైన నాయకుడు అవసరమని స్పష్టంగా అర్థమవుతోంది.

# నర్రెడ్డి గంగిరెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



వీరపునాయన పల్లి, మేజర్‌న్యూస్ : వీరపునాయని పల్లి మండలం గోనుమాకుల పల్లి గ్రామానికి చెందిన నర్రెడ్డి గంగిరెడ్డి (85 సంవత్సరాలు) మంగళవారం మరణించడంతో ఆయన భార్య లీలావతమ్మ, కుమారులు శివప్రసాద్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, కుమార్తె క్రిష్ణ తులశమ్మ, కోడళ్ళు పద్మావతి,సావిత్రి, అల్లుడు ప్రభాకర్ రెడ్డిలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్బంగా స్నేహిత అమృత వారు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేస్తే అంధత్వం తో బాధ పడుతూ ఈ లోకాన్ని చూడలేని అంధులకు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా మరో ఇద్దరి కళ్ళలో జీవించేలా చేసే బృహత్కార్యం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం గా ప్రతి కుటుంబం ఈ నేత్రదానం కార్యక్రమం ఒక కుటుంబ సంప్రదాయం గా అలవరచుకుని అంధ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్బంగా నేత్ర దానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ గ్రామ సభలు

**తహసిల్దార్ బి. రామచంద్రుడు**



తొండూరు, మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వాటిని వినియోగించుకోవాలని తహసిల్దార్ బి.రామచంద్రుడు అన్నారు. మంగళవారం మండలంలోని సైదాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఎ ఓబుల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రెవిన్యూ గ్రామ సభ నిర్వహించార్ను ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూ సర్వేలో జరిగిన లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఇ రాజేశ్వరి మండల సర్వేర్ రాఘవేంద్ర ఆర్.ఐ. ఏసోబు విఆర్ ఓ పుల్లయ్య రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది,రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



పోరుమామిళ్ల రూరల్, మేజర్‌న్యూస్ : సిబిటి పోరుమామిళ్ల క్రైస్ట్ చర్చ్ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ కడప డిస్టిక్ ఉమెన్స్ కమిటీ వారు ఏ.ఐ.టి.సి.సి ఫౌండర్ జయశాలి, పి.డి సుందర్ రావు 75వ జన్మదినం సందర్భంగా సి.బి.టి పోరుమామిళ్ల క్రైస్ట్ చర్చ్ సంఘసభ్యుడు భాస్కర్ కుటుంబము అనారోగ్యంతో ఉండటం వలన కుటుంబానికి రూ. 5,000ల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి యేసు క్రీస్తు వారి ప్రేమ, ఏఐటి సిసి ఫౌండర్ జయశాలి. పి.డి. సుందర రావు స్ఫూర్తి అని ఏఐటి సిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీబీటి జమ్మలమడుగు ప్రిన్సి పాల్ రాజేంద్ర, సభ్యులు రమ్య, సౌమ్య, కిషోర్, పౌలు, నరేంద్ర, సుభాష్ పాల్గొన్నారు.

# జెఎన్‌టియు వైస్ ప్రిన్సిపాల్‌కు పలువురు అభినందనలు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : జెఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన కల్లూరు శేష మహేశ్వరమ్మకి శుభాకాంక్షలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి, వైసీపీ విద్యార్థి విభాగం బృందం. తెలిపారు. పులివెందుల పట్టణంలోని జెఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి గాను విశిష్ట సేవలు అందిస్తూ, కళాశాల విద్యార్థుల ప్రయోజన, విద్యాభివృద్ధికి, ఎన్నో పాఠ్య పుస్తకాలు రచించి యూనివర్సిటీ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకుని వైస్ ప్రిన్సిపల్‌గా పదోన్నతి పొందిన కల్లూరు శేష మహేశ్వరమ్మను స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం, వైసీపీ విద్యార్థి విభాగం బృందం ఆమెను కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన సేవాసమితి అధ్యక్షులు రాజు, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌లక్ష్మణ్ రెడ్డి, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు రాజేష్, రాజు ఈ సందర్బంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికలే కాకుండా సామాజిక బాధ్యతగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంలో సభ్యురాలుగా ఉంటూ సమాజసేవలో పాలు పంచుకోవడం మాకెంతో గర్వకారణంగా ఉందని, మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని, ఎంతోమంది పేద విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.

# మ్యాన్ మిస్సింగ్ పై కేసు

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలం మంగపట్నం గ్రామానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి అనే యువకుడు గత నెల నుంచి కనిపించకపోవడంపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రాంబాబు తెలిపారు. జగదీశ్వర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. సిఐ దస్తగిరి ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# వైయమ్‌వి తెగులు తెల్ల దోమ ద్వారా వ్యాప్తి

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి**



కమలాపురం, మేజర్‌న్యూస్ : వైఎన్‌వి తెగులు తెల్లద్వామ ద్వారా వ్యాప్తి చెందుతుందని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని కమలాపురం, దేవరాజుపల్లి, గంగవరం గ్రామాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి పర్యటించి వేరుశనగ మినుముపంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పైరు పూత దశలో లేదా 40నుంచి 45 రోజుల పైరుకు ఎకరాకు 200 కేజీల జిప్సం ఐదు సెంటీమీటర్ లోతులో పడేవిధంగా వేసుకోవాలని రైతులకు తెలిపాం అన్నారు ఈ జిప్సం వేసుకోవడం వలన గింజ నూనె శాతం మరియు నాణ్యత బాగా వస్తుందని తెలిపారు. వేరుశనగ సాగు చేసిన రైతులు తప్పనిసరిగా జిప్సం వేసుకోవాలని తెలిపారు.వేరుశనగలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన రసం పీల్చు పురుగుల అయినటువంటి తామర పురుగుల ఉధృతి ఎక్కువగా గమనించడం జరిగిందని . తామర పురుగులు బడ్ నెక్రోసిస్ వైరస్ ను వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు గాను నీలం రంగు అట్టలను 15 నుంచి 20 ఎకరాకు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతేకాకుండా పచ్చ దోమ పురుగు ఆశించడం వలన ఆకుల చివర్లు ఎండిపోయి కాలిపోయినట్లు కనిపిస్తాయిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పీ దస్తగిరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మినుము పంటకు సోకే తెగుళ్లపై జాగ్రత్త వహించండి

**వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి**



ముద్దనూరు, మేజర్‌న్యూస్: మినుము పంటలను సాగు చేసే రైతులు ఆ పంటకు సోకే తెగుళ్లపై జాగ్రత్త వహించాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మినుము పంట ను పరిశీలించి, పంట సాగులో మెళకువలు గురించి రైతులకు వివరించారు. రైతులతో కలసి మినుము పంటను పరిశీలించి అనంతరం పల్లాకు తెగులు నివారణ చర్యలు గురించి రైతులకు తెలిపారు. పల్లాకు తెగులు కనిపించిన మొక్కలను గమనించి వెంటనే ఏరి వేసి కాల్చి వేయాలని సూచించారు. అలాగే రసం పీల్చే పురుగు ఉధృతి ని అదుపులో ఉంచేందుకు ముందు జాగ్రత్తగా వేప నూనె 5యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.అలాగే పసుపు రంగు జిగురు అట్టలను ఒక ఎకరా పొలము లో 10 నుండి15 అట్టలు ఏర్పాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు.అలాగే వివిధ పంటల్లో బెట్ట రాకుండా కాపాడుకునేందుకు తేమ సున్నిత దశలను రైతులకు విశదీకరించారు. పంట సాగులో నీటి ఎద్దడి రాకుండా కాపాడుకోవాలని తెలిపారు.అనంతరం స్పింక్లర్స్ తో నీటి తడుల గురించి రైతుల ను అడిగి తెలుసుకోవడం జరిగింది.పొలము పిలుస్తోంది కార్యక్రమంలో ప్రతి రైతు స్వచ్ఛంధముగా పాల్గొని అన్ని విధాలా అవగాహన పొందాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు రాధ,మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు మూలా రెడ్డి, సందిరెడ్డి,భాస్కర్ రెడ్డి,చిరంజీవి రెడ్డి,వెంకట గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

# ఈ కొత్తపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలో ఈ కొత్తపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారి నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. వాటిలో భాగంగా మంగళవారం పులివెందుల మండలం మండలవ్యవసాయం అధికారి నాగ లక్ష్మి మాట్లాడుతూ ప్రసాద్ రెడ్డి రైతు అరటి పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి అక్కడికి వచ్చినగ్రామ రైతులు అధికారులు అందరూ కూడా ఆ పంటను పరిశీలించి వాటికి రసం పిలిచే పురుగు గుడ్లు నివారణ కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నీమస్త్రం తయారు చేయించడం జరిగింది అన్నారు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అందరు రైతులు అనుసరించి పెట్టుబడిని తగ్గించుకొని మంచి ఆహారాన్ని తినాలని అన్నారు స్థానిక రైతులు రైతులకు వ్యవసాయం కొరకు పనిముట్లైన పట్టలు, స్ప్రేయర్లు, సూక్ష్మ పోస్కాలైన ట్రైకో డెర్మ విరిడీ,సూడోమోనాస్ మాకు అవసరమని సబ్సిడీ కింద ప్రభుత్వం ద్వారా ఇవ్వాలని అడగడం జరిగింది. వాటిని మినిట్స్ నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల్ వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, వి ఏ ఏ హరి ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి,శివ పార్వతి సుభహా ని, లక్ష్మీదేవి, జయలత, రైతులు పాల్గొన్నారు

## ఏపీయస్‌పిడీసీఎల్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవము



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ పవర్ డిప్లమో ఇంజనీర్ అసోసియేషన్ ఏపీయస్‌పిడీసీఎల్ జిల్లా కార్యవర్గం వర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్‌గా కే.గోవిందరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్, ఇంజనీర్ ఆపరేషన్, మొలకలచెరువు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీగా టీవీ నరేంద్రనాథ్‌రెడ్డి, ఏఈ, కమర్షియల్, రాయచోటి ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా రాజంపేట డివిజన్ పరిధిలోని పనిచేస్తున్న జీ. శశిధర్ రాజు ఏఈ, కన్‌స్ట్రక్షన్, రాజంపేటకి జిల్లా సెక్రటరీగా, ఎం.వి. చంద్రశేఖర్ ఏఈ, టెక్నికల్, రాజంపేట కి డివిజన్ సెక్రటరీగా, ఏ కిరణ్‌కుమార్ ఇన్చార్జి ఓబులవారిపల్లి కి ట్రెజరర్‌గా ఎం సురేష్ బాబు జెఈ, ఓఎస్‌డి. కోడూరు సబ్‌డివిజన్‌ని ఆర్గనైజేషన్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీ, ఏపీయస్‌పిడీసీఎల్ ఎలక్షన్ ఆఫీసర్ పి.రామకృష్ణరాజు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఏపీయస్‌పిడీసీఎల్ పాల్గొని ఈ ఎన్నికలను జరిపించినారు. ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కొత్త సర్కిల్ కొత్త పోస్ట్ శాంక్షన్ చేయాలని ఖాళీగా ఉన్న ఏఈ పోస్టులను వెంటనే జెఈలకు ప్రమోషన్ ఇచ్చి పని భారం తగ్గించాలని హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ఈనెల 11న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయండి భవణనిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీంభాష భవణనిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నవంబర్ 11వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీంభాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆ మేరకు మంగళవారం తంబళ్ళపల్లి నియోజకవర్గం మలకల చెరువులో మంగళవారం భవననిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత ఇసుకను ప్రభుత్వమే అన్ని ప్రాంతాల్లో స్టాక్‌పాయింట్ల ద్వారా సరఫరా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణసంక్షేమ బోర్డును పునః ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న 42వేల క్లైంలకు నిధులు మంజూరు చేయాలని, బోర్డు నుండి గతంలో దారిమల్లించిన నిధులును బోర్డుకి జమ చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వస్తే సంక్షేమబోర్డు ఫైల్‌పై మొదటి సంతకం పెడతామన్న హామీ నిలబెట్టు కోవాలని లేకుంటే గత వైసిపి ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ నాయకులు ఎస్ రెడ్డిమౌలా నారాయణస్వామి శేషాద్రి, మౌలాలి, అరుణ్‌కుమార్, భాస్కర్, మనోజ్, ఆశిక్ తాపీ మేస్త్రి యూనియన్ నాయకులు చాంద్‌భాషా రంగన్న, రామాంజులు పాల్గొన్నారు.

## కరువు మండలాలుగా ప్రకటించాలని నిరసన



మొలకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా హైవేపై సిపిఐ నాయకులు నిరసన తెలియజేశారు. ములకలచెరువు, పెద్దమండెం మండలాలను కరువు జిల్లాలుగా ప్రకటించి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. కార్యక్రమంలో అంజనప్ప, నాగరాజు, భాస్కర్, శంకరప్ప, శివప్ప, నిజాంద్దీన్, రమణప్ప, రామచంద్ర, నరసింహులు పాల్గొని నిరసన తెలియజేశారు

# మదనపల్లెలో లాంఛనంగా రైతు బజార్ ప్రారంభం

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జేసి ఆదర్శ రాజేంద్రన్**



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : మదనపల్లెలో గడిచిన 14 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైతు బజారును ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా సంయుక్త కలెక్టర్లు మార్కెటింగ్, వ్యవసాయ ఉద్యానవనశాఖ, రెవెన్యూ, మునిసిపల్ అధికారులతో కలసి స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లెలో దశాబ్దకాలంగా నిరుపయోగంగా ఉన్న రైతు బజారును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కలెక్టర్ సంయుక్త కలెక్టర్లు చూపించిన చొరవను కొనియాడారు. ఇందులో రైతులు పండిం చిన పంటలు నేరుగా అమ్ముకోవడానికి ఉచితంగా స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. మార్కెటింగ్ ఏడి త్యాగరాజు రైతుబజారును పునః ప్రారంభంలో క్రియా శీలకంగా వ్యవహరించారని అభినందించారు. సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో రైతుల అభిరుచి మేరకు అన్ని మౌలిక సదుపాయాలతో రైతుబజారును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రైతు బజారును వినియోగంలోకి తీసుకురావడానికి మరింత ప్రచారాన్ని కల్పిస్తామన్నారు. కోమిటివాని చెరువును అభివృద్ధి చేయడంతోపాటు వాకింగ్‌ట్రాక్, లైటింగ్, బోటింగ్ ఏర్పాటు చేయడానికి తమ పరిధిలో నిధులు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. మార్కెటింగ్ ఎడి త్యాగరాజు మాట్లాడుతూ మదనపల్లి రైతు బజారును జిల్లాకే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడానికి కలెక్టర్ సంయుక్త కలెక్టర్లు ప్రత్యేకంగా నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్య క్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ, టమోటో మార్కెట్ కార్యదర్శి అభిలాష్, మొలకల చెరువు మార్కెట్ కార్యదర్శి జగదీష్, అగ్రికల్చర్ ఏడి శివశంకర్, జిల్లా ఉద్యాన అధికారి పి.రవిచంద్రబాబు, మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్, హెచ్‌ఓ ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మండల తహసిల్దార్ ఖాజాబీ, నాయకులు ఎస్.ఏ.మస్తాన్, నాదెళ్ల విద్యాసాగర్, ముసలికుంట నాగయ్య, యర్రబల్లి వెంకట రమణరెడ్డి, ప్రభాకర్, బీదం గురునాథ్‌యాదవ్, బెస్త రమణ, జివినాయుడు, జేసిబీ మధుసూదన్‌రెడ్డి, బాలమాలిశేఖర్, మాజీ కౌన్సిలర్ రాధమ్మ, జాఫరన్నీషా, రైతులు రాజన్న, వెంకటలక్ష్మమ్మ, రాజశేఖర్ రైతులు అధికారులు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులకు ట్రివియా టెక్నికల్ పోటీలు



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు టెక్‌క్లబ్ వారు కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం మిట్స్ ట్రివియా టెక్నికల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నికల్‌పై జ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. కోడింగుపై అవగహన పెంచుకోవడా నికి విద్యార్థులకు ప్రతి రంగంలోనూ వారి నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే విధంగా చేయడానికి ఈ క్లబ్ కృషి చేస్తున్నదన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అనేది ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ అంతకు మించిన రంగాలలో విజయానికి అవసరమైన ఆవిష్కరణ, సమస్య-పరిష్కార క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాల పునాదిగా పని చేస్తుందన్నారు. కార్యక్రమాలు అకడమిక్ నాలెడ్జ్ రియల్-వరల్డ్ అప్లికేషన్ మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతా యన్నారు. కార్యకమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ టేక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ దినేష్, టెక్‌క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మగేష్ కుమార్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ డి.గీతిక పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాల కరపత్రాలు ఆవిష్కరణ



రాజంపేట, మేజర్‌న్యూస్ గీతా జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం మన్నూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాంశాలలో నిర్వహించే జిల్లాస్థాయి భగవద్గీత శ్లోకాలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం సాయంత్రం పాఠశాలలో ఆవిష్కరించారు. మన్నూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపిబాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ధర్మప్రవాచకులు కొత్త నరసిం హులు, భగవద్గీత బోధకులు నారాయణ, విశ్రాంత తెలుగు ఉపన్యాస కులు బొట్టా రామచంద్రయ్యనాయుడు, శ్రీవారి భక్తసేవా సమితి అధ్యక్షులు రఘు నాథ్, భగవాన్ గీత సేవా సత్సంగం కోశాధికారి నాగా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు మనోహర్ మల్లెల హైమావతి, ఆకేపాటి మహేశ్వరమ్మ, కె.శ్రీదేవి, రాజశేఖర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీతలోని ఆరవ అధ్యాయమైన ఆత్మ సంయమయోగంలోని 47 శ్లోకాలను విద్యార్థులు చెప్పాల్సి ఉంటుందన్నారు. 6, 7 తరగతులు ఒక విభాగంగాను, 8, 9, 10 తరగతులు మరొక విభాగంగాను పోటీలు నిర్వహించ నున్నామన్నారు. 18 సంవత్సరాలలోపు వారు ఒక విభాగంగాను, 18 సంవత్సరాలపై పడినవారు మరొక విభాగంగాను సంపూర్ణ భగవద్గీతపై శ్లోకాలను పఠించవచ్చున్నారు. అన్ని విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లలో నిలిచిన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని వారు చెప్పారు. కనుక పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి పిల్లలను తర్ఫీదు చేసి పోటీలకు పంపించాలని వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు జి.శంకర్ యాదవ్ మంగళవారం రాష్ట్ర మంత్రులైన అనగాని సత్యప్రసాద్, వై.సత్యకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేని మంత్రులు ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందించాలని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు భరోసానివ్వాలని ఆయన కోరడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ రాష్ట్ర మంత్రులను కలవడం పట్ల పలువురు టిడిపి నాయకులు,కార్యక్రర్తలు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే తంబళ్లపల్లె టిడిపికి మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థులు క్రీడల్లో గొప్పగా రాణించాలి : ఎమ్మెల్యే



మదనపల్లెటౌన్, మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రీడల్లో అత్యు త్తమంగా రాణించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆకాంక్షించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు అండర్ -14 వాలీబాల్ స్టేట్ సెలక్షన్స్ జరిగాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరై ఎంపిక విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోను సత్తాచాటాలని, తద్వారా మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాసాగర్, శ్రీనివాసులు, నవీన్ చౌదరి, వేణుగోపాల్, ఆర్.వి.రమణ పాల్గొన్నారు.

# సమస్యల్ని సాగదీస్తే సహించేది లేదు

## శాసన సభ్యులు నల్లారి



పీలేరు మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పీలేరు మండల స్థాయి అధికారులు గ్రామీణ ప్రాంతాలు, మండలాల్లో మరుగున పడ్డ సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు చేపట్టాలని సమస్యల్ని సాగదీస్తే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండల శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన కలికిరి, పీలేరు మండలాల్లో మండల అధికారులు, కూటమి శ్రేణులతో సమావేశమయ్యారు. ప్రతి గ్రామము నుండి కార్యకర్తలు అభిమాన సంఘాలు కూటమి సభ్యులు నల్లారి అభిమానుల ముందు వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంతాల్లో మురికి కాలువలు, విద్యుత్‌దీపాలు, త్రాగునీరు, డ్రైనేజ్, మట్టి, సీసీరోడ్లు, సమస్యలు, రైతుల వ్యవసాయ భూసమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన భూ సర్వేతో సమస్యలు రైతులకు గుది బండగా మారాయని, ఎలాంటి సమస్యలైనా నా దృష్టికి రాకుండా చూడాలని అన్నారు. కూటమి శ్రేణులు కార్యకర్తలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు ఆదేశిస్తూ తనకోసం, పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆయన తెలిపారు.

# రీ సర్వేతో ఏర్పడ్డ భూ సమస్యలను గ్రామసభల్లో పరిష్కారం



రామాపురం మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన రీసర్వేలో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభల్ను జరుగుతున్నాయని రీసర్వే డిప్యూటీ తహల్దార్ శశికళ అన్నారు మండలంలోని చిట్లూరు గ్రామ సచివాలయంలో మంగళ వారం రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో5114.76 ఎకరాల భూమి రీసర్వే జరిగిందని రీ సర్వే సమయంలో తమ భూమికొలతలు తక్కువ ఉన్నా, ఒకరి భూమి మరొక రికి మారి ఉన్న గ్రామసభ దృష్టి తీసుకురావాలన్నారు రీసర్వేలో తమ భూమి తక్కువ చూపించారని మరో ఒకరికి పోయిందని ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అలాంటి సమస్యల పరిష్కారానికి గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు భూ సమస్యలు ఏర్పడిన వారు గ్రామ సభలో అర్జీలు ఇవ్వాలన్నారు ఈ సమావేశంలో టిడిపి నాయకుడు సురేందర్ రెడ్డి, దేవదర్శన్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, సర్పంచ్ రామాంజులు ఆర్ఐ సమ్మద్ ఖాన్ వీఆర్వో వెంకటసుబ్బయ్య గ్రామ సర్వేయర్‌మణికంట అర్జున్ గ్రామప్రజలు రైట్కుతుల్ను పాల్గొన్నారు

# పుట్టకు పాలు పోయడానికి పోటెత్తిన జనాలు



రాజంపేట మేజర్‌న్యూస్: నాగుల చవితి కావడంతో రాజంపేట రహదారుల భవనముల శాఖ కాంపౌండ్ వాల్‌లో ఉన్న పుట్టకు పాలు పోయడానికి భక్తులు పోటెత్తారు. పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు మంగళవారం తెల్లవారుజామున పుట్ట చుట్టూ దారం చుట్టి,పాలు పోసి, టెంకాయ సమర్పించి, భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. పట్టణంలో నాగుల చవితి సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది.

# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జేసీ





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్,మదనపల్లి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలు, చుక్కల భూముల సమస్యలు,జాతీయ రహదారి పెండింగ్ పనులు తదితర అంశాలపై సమీక్షించి వాటిని త్వరగా పరిష్కరించే విధంగా తగు సూచనలను చేశారు. అనంతరం కోమటివాని చెరువును సందర్శించి అధికారులకు తగు సూచనలను చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ పాల్గొన్నారు.

# డిస్టిక్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులుగా మనోహర్



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ : డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మోనట రింగ్ కమిటీ సభ్యులుగా రాయచోటి మండల పరిధిలోని యండపల్లి గ్రామం ఎగువ హరిజనవాడకు చెందిన బండకింద మనోహర్‌ను నియమించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సమస్యల పరిష్కారంలో మోనిటరింగ్ కమిటీ ప్రత్యేకంగా వ్యవహరించనుంది. కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఈ మానిటరింగ్ కమిటీలో 11 మంది సభ్యులు ఉండగా అందులో రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాయచోటి మండలం నుండి బండ కింద మనోహర్, రామాపురం మండలం చిట్లూరుకు చెందిన వెంకటరమణ, లక్కిరెడ్డి పల్లెకు చెందిన రాజశేఖర్‌ను సభ్యులుగా నియమించారు. బండ కింద మనోహర్ గతంలో ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా కన్వీనర్గా, టిడిపి ఉమ్మడి కడప జిల్లా కార్యవర్గ సభ్యులుగా,టిడిపి ఎస్సీ సెల్ ఉమ్మడి కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. సందర్భంగా బండ కింద మనోహర్ మాట్లాడుతూ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో అవకాశం కల్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి బాల సుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాకార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, టిడిపి నేత సైకంశ్రీనివాసులురెడ్డికు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో జిల్లా అభి వృద్ధికితో పాటు దళితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# గ్రామసభల ద్వారా భూ సమస్యల పరిష్కారం

## మద్దిరేవుల గ్రామసభలో తాసిల్దార్ శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ లక్కిరెడ్డి పల్లి మండలంలోని మద్దిరెవుల, ఈడిగ పల్లె సచివాలయం నందు మంగళవారం రెవిన్యూ గ్రామసభ నిర్వహించారు. ప్రజల నుంచిభూ సమస్యలు ఉన్న వారి నుండి అర్జీలను రెవిన్యూ సిబ్బంది స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రీ సర్వేలో తప్పులను, జాయింట్ నెంబర్లను, మీ భూమి దగ్గరికి రెవిన్యూ సిబ్బంది సర్వేయర్ తో కలిసి వచ్చి మీ సమస్యలను తీరుస్తారని ఆయన తెలియజేసాడు. గ్రామసభ ఈ రోజుతో పాటు రేపు కూడా నిర్వహిస్తామని అన్నారు. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి పరిష్కారం కానీ భూ సమస్యలను గ్రామసభల ద్వారా పరిష్కరించి ప్రజలకు, రైతులకు న్యాయం చేయాలని ఆమె తాసిల్దార్ శ్రీనివాసులను కోరారు. ఈ రోజు గ్రామములో అందుబాటులో లేనటువంటి ప్రజలు రేపు కూడా వచ్చి అర్జీలు సమర్పించవచ్చని ఆర్ఐ రాజేష్ తెలియజేశాడు. మండల సర్వేయర్ మదన్ మోహన్ రెడ్డి, సెక్రటరీ సిరిబాబు, గ్రామ సర్వేయర్లు వేణు, ఓం ప్రకాష్ రెడ్డి,మారుతి వినయ్, గౌరీ, లావణ్య సచివాలయం సిబ్బంది. టిడిపి నాయకులు ముమ్మిడి బాబుల్‌రెడ్డి, తుమ్మల గంగయ్య హరినాథ కావలి ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కలికిరి మేజర్‌న్యూస్: కలికిరి మండలంలోని గుట్టపాలెం పంచాయతీ చీకిరాల బర్నేపల్లిలో నూతనంగా నిర్మించిన 33/11 కే వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మండలంలో ఎన్నో సబ్‌స్టేషన్‌లను ప్రారంభించిన ఘనత నల్లారి ఫ్యామిలీకి దక్కింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎన్నో మహెూత్తర కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఇచ్చిన పీలేరు నియోజకవర్గ ప్రజలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, నల్లారి చంద్రారెడ్డి, గుట్టపాలెం మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ యతేంద్ర, అన్నమయ్య జిల్లా ఎస్ఈఆర్.చంద్రశేఖర్ రెడ్డి, పీలేరు ఆపరేషన్ డిఈ వై.చంద్రశేఖర్ రెడ్డి, డివైఈఈ. జ్ఞానేశ్వర్, ఏఈ. బి. వసంత్‌కుమార్ రెడ్డి, కలికిరి డివైఈఈ ఎం.శివయ్య, ఏఈలు జి ముజిబుర్ రహిమాన్, వాయల్పాడు ఏఈ ఎం.రాజ శేఖర్, కలికిరి లైన్‌ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసప్రసాద్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రసూల్ సాహెబ్, లైన్మెన్ మణి, టిడిపి నాయకులు విజయశేఖర్‌రెడ్డి, బి వెంకటరమణ, నాగరాజా, రెడ్డప్పరెడ్డి, శ్రీనివాసవర్మ, సిద్ధప్ప, పాల్గొన్నారు.

# అవినీతి జరిగితే సహించేది లేదు

## మండల సమావేశంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి




కలికిరి మేజర్ న్యూస్ : మండలంలో ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే సహించేది లేదని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ వారీగా ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధిపై సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, సెక్రటరీలు, మండల అధికారులతో చర్చించారు. మండల స్థాయి అధికారులు ముఖ్యంగా రెవెన్యూ అధికారులు అవినీతికి దూరంగా ఉండాలని, రెవెన్యూ సమస్యలు ఎప్పటి కప్పు డు పరిష్కరించాలని సూచించారు. సచివాలయం సిబ్బంది, మండల స్థాయి అధికారులు గ్రామ, మండల స్థాయి నాయకులు కార్యకర్తలతో నాయకులతో సమన్వయంగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కొంతమంది నాయకులు అధికారుల తీరు పట్ల ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయన స్పందిస్తూ ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల నిబద్ధత కలిగిన అధికారులు మాత్రమే ఇక్కడ పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిజా ముద్దీన్, సీనియర్ నాయకులు చంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మికర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మాలతి, యువనాయకుడు రెడ్డివారి యోగేష్ రెడ్డి, చంద్రశేఖర్, ఎంపీడీవో భానుమూర్తి రావు మండలస్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలిచే సీటు ఓడగొట్టుకుని....

(మొదటి పేజీ తరువాయి)

పోవడానికి కారణం మీరే అని, పార్టీ నాయకులను కార్యకర్తలను గుర్తించకపోవడం, ముందు నుంచి పని చేస్తున్న వాళ్ళని కాకుండా, కొత్తగా వచ్చిన వారిని ప్రోత్సహించడం వలన పార్టీ గ్యాదర్ దెబ్బతినిందని, టిడిపి ఏ ప్రోగ్రాం జరిగిన కూడా కార్యకర్తలను గుర్తించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. మీరు చేసే చేష్టాల వలన, తప్పిదాల వలన తప్పుడు సూచనల వలన పార్టీని నాశనం చేశారని, పాత కార్యకర్తలను పట్టించుకోకుండా కొత్తగా వచ్చిన వాళ్లను దగ్గర తీయడం వలన పార్టీ నాశనం చేశారని నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతులారా గెలవాల్సిన సీటును కోల్పోయి, ఎన్నికల సమయంలో డబ్బులు పంచడంలో విఫలమై, ఇప్పుడు సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం ఎలా తీసుకురాగలమో చెప్పాలని, ఇప్పటికైనా వ్యక్తిగత ప్రయోజనాలు మాని పార్టీ కార్యకర్తలను, నాయకులను గుర్తించాలని ఆయన కోరారు.

# మంత్రి సవితకు ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు





పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో మొట్టమొదటిసారి పులివెందులకు విచ్చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ జోలి శాఖ మంత్రి సవితకు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, ఇతర టిడిపి నాయకులు పుష్పగుచ్ఛం అందించి పులివెందుల టీడీపీ పార్టీ కార్యాలయంలోకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ పులివెందులలో ఇంతటి జనాభా ఆప్యాయతను చూస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. వాటిలో భాగంగా బీటెక్ రవి మంత్రి సవితతో ముఖాముఖిగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం సంబంధించి పలు విషయాలు వారు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారితో ముచ్చటించారు. అనంతరం కడప కలక్టరేట్‌లో జరిగే జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ గంగాధర్ రెడ్డి, తొండూరు మండల నాయకులు శివ మోహన్ రెడ్డి లింగాల మండల నాయకులు సంజీవరెడ్డి, విశ్వనాథ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కలిసిన విజయమ్మ, సమన్వయకర్త రితీష్ రెడ్డి

బద్వేల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి మరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. కడప జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా పర్యటనకు వచ్చేసిన చేనేత, జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నందు మొట్టమొదటిసారిగా కడప జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమన్వయకర్త రితీష్ రెడ్డి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్నతో కలిసి మంత్రి సవితను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై యువ నాయకుడు రితీష్ రెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఆమెకు క్లుప్తంగా వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కడప జిల్లాలో అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా అన్ని విధాల అభివృద్ధి చేస్తా మని పార్టీ కి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు ఎలాంటికష్టం వచ్చినా పార్టీ తరఫున అండగా ఉండి వారినిఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు విస్తృత ప్రచారం



నిర్వహించాలని అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వైసిపి నాయకులు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్డీఏ కూటమినేతలుకార్యకర్తలు పాల్గొన్ని అభినందనలు తెలిపారు..

# మూడు నెలల జీతాలు తక్షణమే అందించండి

వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 108,104, సిబ్బంది అయిన తమకు తక్షణమే పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలు తక్షణమే అందించాలని వేముల వైద్యాధికారి శరణ్య కి సిబ్బంది మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా 108,104 సిబ్బంది మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు అందించలేదని వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. అందరి ఆరోగ్యం కోసం నిత్యం శ్రమించే మాకు మూడు నెలల నుంచి జీతాలు లేక తమ కుటుంబాలు ఆకలితో అల్లాడిపోతున్నాయని,అందరి బాగు కోరే మాకు వెంటనే జీతాలు అందించాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు.అంతే కాకుండా 104 సేవలను నేరుగా ప్రభుత్వం పి హెచ్ సి ల ద్వారా నిర్వహించాలి అని అన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించలి అని,జూనియర్ డ్రైవర్ కు, డి ఈ ఓ లకు జి ఓ నంబర్ 7 ప్రకారం జీతాలు ఇవ్వాలి



అని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ జీతాలు వెంటనే అందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతామన్నారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది సతీష్ కుమార్ రెడ్డి,సూరి యర్రసని,సతీష్ పాల్గొన్నారు

## సొంత నిధులతో సిమెంటు ర్యాంప్

వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక గరుగు వీధిలో ఎంపీటీసీ పద్మా రాజ్ కుమార్ తన సొంత నిధులతో సిమెంటు ర్యాంపును ఏర్పాటు చేశారు. సోమవారం ఆ వీధిలోని ప్రజలు రాంపు లేకపోవడం వల్ల పాదాచారులు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి వీధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రోడ్డు మధ్యలో సిమెంటు ర్యాంపును ఏర్పాటు చేయించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. దీంతో ఆ వీధి ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు.



# అవధూత శ్రీ కొండయ్యస్వామి 43వ జన్మదినోత్సవ వేడుకలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మునిసిపాలిటీ పరిధి, ధరణి తిమ్మాయపల్లెలో వెలసిన అవధూతశ్రీ కొండయ్య స్వామి 43వ జన్మదినోత్సవ వేడుకలు స్వామి శిష్య బృందం ఘనంగా నిర్వహించారు. స్వామివారు భక్తుల మధ్యన కేక్ కట్ చేసిజన్మదినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా జబర్దస్త్ నూకలరాజు టీమ్ వారి కార్యక్రమాలు, పాటకచేరి కార్యక్రమం, చెక్కభజన, కోలాట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 6వ తేది రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభరాజులకు మొదటిబహుమతిగా రూ. 3 లక్షలు, రెండవ బహుమతిగా 2 లక్షల రూపాయలు అందజేస్తారు. మొదటి బహుమతి దాత ప్రొద్దుటూరుకు చెందిన బుడ్డారామసుబ్బారెడ్డి, రెండవ బహుమతిని కడపకు చెందిన ప్రదీప్ రెడ్డిలు అందజేస్తారు. 7వ తేదిన బండలాగుడు పోటీల నిర్వహణ ఉంటుంది.ఇందులో మొదటి బహుమతి నుంచి 5 స్థాయి వరకు బహుమతులు అందజేస్తారు. 7వ తేదినే చిన్న బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. 8వ తేదీన మనుష్యులచే గుండు ఎత్తు పందెం పోటీలు ఉంటాయి. శ్రీ అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా కార్యక్రమాలకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు స్వామి భక్త బృందం వారు తెలిపారు. అనంతరం స్వామి వారి భక్తులకు కేక్‌ను పంచిపెట్టారు.

# మహిళలకు భద్రత ఎంత..?




పోరుమామిళ్ల రూరల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిన్నారులకు మహిళలకు భద్రత అనేదిరోజురోజు కు కనుమరుగు అవుతోందని దారుణానికి ఒడిగట్టే మానవ మృగాలను జైల్లో మేపడం తప్ప వాటిని కఠినంగా శిక్షలు వేయకపోవడంతోనే రోజు రోజుకు అఘాయిత్యాలు పెరిపోతు న్నాయని హ్యూమన్ రేట్స్ సభ్యులు చీఫ్ గంగన్న,పబ్లిసిటీ ఆఫీసర్ ఫణిరావు లు పేర్కొన్నారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కార్యా లయంలో వారు మీడియా సమా వేశంలో మాట్లాడుతూ మానవ మృగాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఎందుకు చూసిచూడనట్టు వ్యవ హరిస్తుందో అర్థంకావట్లేదన్నారు. మహిళలు, చిన్నారుల పై ఏదో ఒక మూల మహిళలు అత్యాచారానికిగురవుతున్నారని వారిపైకఠిన శిక్ష అమలు చేయాలని ఆల్ ఇండియా మానవ హక్కుల సంస్థ ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. మొన్న బద్వేల్ లో 14సంవత్స రాల పాపకి జరిగిన ఆగాథ్యం, మరవ కముందే తిరుపతిలో మూడున్నర ఏళ్ల పాపపై జరి గిన ఘటన, ఈరోజు పదవ తరగతి అమ్మాయిని ముళ్ళ పొదల్లోకి తీసుకొని పోయి ఇద్దరు చేసిన అఘా యిత్యం, ఒక ఉపాధ్యాయుడు ఐదో తరగతి పాపకు తొడ కొరికి బెదిరించడం. ఏమిటి ప్రభుత్వం ఇన్ని జరుగుతున్న చూస్తూ ఉన్న ఈ ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా మా నవ హక్కుల సంస్థ చెప్పుతున్నది ఏందంటే ఇప్పటికైనా ఇలా ఎందుకు జరుగుతున్నాయి. గంజాయి సేవించి ఇలా చేస్తున్నారని కొన్ని ఆధా రాలు దొరుకుతున్నాయి కదా? ఇలాంటప్పుడు ప్రభుత్వం కొన్ని చట్టాలు మన ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేకంగా తీసుకొని వస్తే బాగుంటుం దని మా అభిప్రాయం. హోమ్ మినిస్టర్ మహిళ కావటంతో మహి ళలపై జరుగుతున్న అత్యాచారాలపై ఏవిధంగా స్పందించాలో హోమ్ మినిస్టర్ తెలుసుకోవాలి. ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోమ్ మినిస్టర్, ఒక్కసారి ఆలోచించండి ఆంధ్రప్రదేశ్లో ఏ విధంగాఉందో పరి స్థితి కాబట్టి మా సంస్థనుండి మేము గట్టిగా ఈ ప్రభుత్వాన్ని అడుగుతు న్నది ఇలాంటి దుశ్చర్యలు చేసిన వారు ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే కఠిన శిక్ష విధించాలని ఆలిండియా గారు సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి ఆఫీస్ సెక్రటరీ సుమంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందన్నారు.

# మంత్రి సవితకు బీటెక్ రవి స్వాగతం



లింగాల,మేజర్‌న్యూస్:కడప జిల్లా పర్యటన సందర్భంగా పులివెం దులకు మొదటిసారి విచ్చేసిన బీసీ,సంక్షేమ, జోలి శాఖ మంత్రి ఎస్ సవితకు స్వాగతం పలికిన పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రారెడ్డి, పులివెం దుల మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, తొండూరు శివ మో హన్ రెడ్డి, రాఘవరెడ్డి,దేవ రెడ్డి సంజీవరెడ్డి, పార్నపల్లి ధనుంజయ నాయుడు, లిం గాల గంగాధర్ రెడ్డి,మండల నాయకులు, ఆమెకు స్వాగతం పలికారు. అలా గే అంబకపల్లి గ్రామంలో ఆ గ్రామ నాయకులు రామ సుబ్బారెడ్డి, గం గాధర్ రెడ్డి, రమణారెడ్డి, రామ్మోహన్, సూర్యనారాయణ, మంత్రి, సవిత, బీటెక్ రవి, సంజీవరెడ్డికీ స్వాగతం పలికి పూలమాలలు వేసి వారికి స్వాగతం పలికారు. అనంతరం పులివెందుల టిడిపి ఆఫీస్ వద్దకు మంత్రి చేరుకు న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెండ్లూరు గ్రామంలో పొలం పిలుస్తుంది




వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక పెండ్లూరు గ్రామం నందు మంగళవారం మధ్యాహ్నం వేముల మండల వ్యవసాయ అధి కారి వి.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పెండ్లూరు గ్రామ పంచాయతీ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవ సాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ రబి సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలి పారు. ఈ సీజన్ లో రైతులే ప్రీమియం అమౌంట్ ను మీ సేవ కేంద్రం లో కాని, గ్రామ సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర, డిసెంబర్ 15 వ తేదీ లోపల కట్టాలన్నారు. రైతులు %=ాఖ% అసిస్టెంట్ ను సంప్రదించి పం ట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాసుబుక్‌ని తీసుకొని మీసేవ కేంద్రంలో సమర్పించి ప్రీమియం అమౌంట్‌ను చెల్లించాలని అన్నారు.రబీలో శనగ సాగులో నూతన యాజ మాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు.శనగ సాగులో ప్రధానంగా ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు నివారణకు ఒక కేజీ విత్తనాలకు 8 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శు ద్ధి చేయాలని తెలిపారు. అలాగే శనగపచ్చ పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన లోతు దిక్కులు, లింగాకర్షక బుట్టలు, అంతర పంటలు, పక్షిస్తావరాలు, వేపగింజలు కషాయము తో పిచికారి, వంటి పద్ధతులు పాటించి చివరగా రసాయనిక పురుగు మందులు వాడాలి. శనగపచ్చ పురుగు లార్వా మొదటి రెండు దశలలో ఉంటే ఆసిఫేట్ ఒక లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలిని వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్స్ నాగసుధర్సన్, ఏలీసా, నందిని ,లలిత, హారిక ,లక్ష్మీదేవి రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# మంచూరి సూర్యనారాయణ రెడ్డి 20వేలు ఆర్థికసాయం



అట్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విఆర్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం ఇటీవల అనారోగ్యంతో తిరుపతిలోని రష్ హాస్పిటల్‌లో జాయిన్ అయి వైద్యులచే చికిత్స తీసుకుంటుండగా డాక్టర్ ఆపరేషన్ కోసం డబ్బు ఎక్కువ ఖర్చు అవు తుందని చెప్పడంతో నాగేశం దాతల సాయం కోరారు సమాచారం తెలుసుకున్న ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి నాగేశాన్ని ఫోన్ ద్వారా మాట్లాడి పరామర్శించారు ఆపరేషన్ కోసం సూర్యనా రాయణ రెడ్డి 20000 వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు నాగేశం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో త్వరగా అనారోగ్యం నుండి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు స్థానిక టిడిపి యువ నాయకుడు కొమ్మూరు ప్రసాద్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య రేవెల్ల రామసుబ్బయ్య ల ద్వారా ఆర్థిక సాయ్యాన్ని అందజేశారు నాగేశం స్వగ్రామం అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామం స్థానిక టిడిపి నాయకులు కూడా నాగేశం వైద్యం కోసం విరాళాలను సేకరించి ఆయన కుటుంబానికి అందజేస్తామని టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు దాతలు నాగేశం వైద్యం కోసం సాయం చేయాలని పేర్కొన్నారు

# ప్రమాద స్థాయి గర్భవతులను గుర్తించండి



చాపాడు, మేజర్‌న్యూస్: ప్రమాద స్థాయి గర్భవతులను గుర్తిం చాలని డాక్టర్ శ్రీవాణి,మాధురీలు ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలకు ఎంఎల్ హెచ్‌పిలకు సూచించారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు ఆశా సమా వేశం నిర్వహించడం జరిగింది..ఈ సమావేశంలో చాపాడు వైద్యాధికా రులు డాక్టర్ శ్రీవాణి, కావ్య మాధురిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడు తూ పెరుగుదల పర్యవేక్షణ, పిల్లల అభివృద్ధి, ఏఆర్ఐ, న్యుమోనియా, పురు షుల కుటుంబ నియంత్రణలో భాగస్వామ్యం పై దృష్టి పెట్టాలని ఈ సమావే శంలో పేర్కొన్నారు. నవజాత శిశువు సంరక్షణ పై దృష్టి పెట్టాలని, పెరుగు దల మరియు అభివృద్ధి మైలు రాళ్ళను ట్రాక్ చేయడం, పెరుగుదల పర్యవే క్షణ యొక్క ప్రాముఖ్యత ,పెరుగుదల మందగించడం,కారణాలను, చికిత్సల ను గుర్తించడం, ఏఆర్ ఐ,న్యుమోనియా, నివారణ కోసం ఇండోర్, ఔట్ డోర్ వాయు కాలుష్య నియంత్రణ, ప్రారంభ రోగ నిర్ధారణ మరియు రెఫరల్ కు టుంబ నియంత్రణ అంతరం, పరిమిత పద్ధతులు ,సేవలు పొందడం గృహ ఆధారిత నవజాత సంరక్షణ, గృహ ఆధారిత చిన్న పిల్లల సంరక్షణ, వైద్య సేవలు అందించాలని డాక్టర్ శ్రీవాణి, కావ్య మాధురిలు వైద్య సిబ్బందికి తెలియజేశారు . ప్రమాద స్థాయి గర్భిణి మహిళలను వెను వెంటనే గుర్తిం చాలని, వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య,సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబూ రెడ్డి,యంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌యంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం




కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం లోని చెన్నుపల్లె గ్రామ పంచాయతీ లోని గోపవరంపల్లె,చెన్నుపల్లే గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారుల ఆధ్వర్యం లో మంగళ వారం కలసపాడు మండలంలోని గోపవరం పల్లె గ్రామాంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ చెన్నుపల్లె గోపవరంపల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు మినుము పంట సాగు యాజమాన్యం లో మెలుకువలపై వ్యవసాయ రైతులకు మినుము పంట సాగు చేసుకునే రైతులు వ్యవసాయదారులకు వ్యవసాయశాఖ అధికారులు పలు సూచనలు సలహాలు పద్ధతులను పాటించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై. కుమార్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వెల్లాల ఆలయానికి రూ.5.47 లక్షల ఆదాయం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: పురాతనవెల్లాల దేవస్థానానికి వివిధ వేలం పాటల ద్వారా రూ5,47,099 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బి.వి.నరసయ్య తెలిపారు మంగళవారం దేవస్థానం ఆవరణంలోని శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో తలనీలాలు, కళ్యాణ మండపం నిర్వహణ, డెకరేషన్, భక్తులు సమర్పించిన వస్తువులకు వేలంపాట నిర్వహిం చారు. ఈ వేలంపాటలో కళ్యాణ మండపం నిర్వహణకు రూ3,38,000 లక్షలు,డెకరేషన్ రూ1,00,000 లక్ష, పెసరబేడలతో కూడిన బియ్యం రూ99, 000వేలు, బెల్లం రూ4,294వేలు, నువ్వులనూనె రూ2,775 వేలు, ఆముదం రూ. 1,290 వేలు, పెసరబేడలు రూ. 1,740 వేలువేలం పాట ద్వారా ఆదాయం లభించింది అన్నారు. భక్తులు సమర్పించిన తలనీలాల ఒక ఏడాది పాటు ప్రోగు చేసుకునే హక్కుకు గాను సరైన ధర రాకపోవడంతో ఈ వేలంపాటను వాయిదా వేసినట్లు తెలిపారు.వేలం పాట దేవాదాయ శాఖప్రొద్దుటూరు డివిజనల్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్, గోపాయపల్లె లక్ష్మీనారాయణరెడ్డి, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దత్తత కార్యక్రమం




పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల" వారు గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా 'విలువ ఆధారిత ఉత్పత్తుల అవగాహన కార్యక్రమం' కళాశాల దత్తత గ్రామం అయిన బ్రాహ్మణపల్లిలో 05 నవంబరు ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మార్గదర్శకత్వంలో జరుగు తున్నదని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల గ్రామ దత్తత కార్యక్రమ చైర్మన్ డాక్టర్ ఎమ్. కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా వివిధ పండ్ల ఉత్పత్తుల నుండి జ్యూస్, స్క్వాష్ తయారీ విధానం, నిల్వ చేసే పద్ధతులు గురించి అవగాహన కార్యక్రమం గ్రామ స్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో వ్యాధులు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి : డాక్టర్ శైలజ

కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎన్. సి. శైలజ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, మరియు ఏఎన్ఎం, ఆశా వర్కర్ల సమా వేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలసపాడు మండలంలో ప్రస్తుత ఆరోగ్యరీత్యా ప్రజలకు వైద్యం అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. అయినా కూడా ఇటీవల కురిసిన వర్షాల వల్ల నీరు నిలవండి దోమలు వచ్చి అక్కడక్కడ జ్వరాలు వచ్చాయని ప్రతిరోజు ఓపి 80 నుండి 150 వరకు ప్రజలకు వైద్య సేవలు చేస్తున్నామని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని చిన్నారి బిడ్డల కు దోమల భారీ నుండి రక్షించుటకు దోమతెరలు వాడాలని తెలిపారు. అలాగే పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు ఆరోగ్య సంబంధించిన రికార్డ్స్ ను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, ఎంపిహెచ్ఈఓ, ఖాదర్ బాషా, సి హెచ్ ఓ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మైసూరా వారిపల్లెలో పొలం పిలుస్తుంది



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలోని మైసూరా వారి పల్లెలో వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఒకే పంటను పండించకుండా అంతర్ పంటలుపై దృష్టి సారిస్తే రైతుకు మంచి ఆదాయం పొందడానికి వీలు కలుగుతుందని వ్యవసాయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. మంచి ఆదాయం పొందడానికి ఈ మార్గాన్ని ప్రతి రైతు ఎంచుకోవాలని అన్నారు. రైతులు చీడపీడలను తగ్గించుకోవడానికి తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలని ప్రతి పంటలో సూక్ష్మ పోషకాలు తప్పనిసరిగా అందిస్తే రైతులు మంచి దిగుబడులను పొందవచ్చు అని తెలియజేశారు. సువెన్ కంపెనీ జనరల్ మేనేజర్ కొండారెడ్డి రైతులు పామాయిల్ సాగు చేస్తే ఉచిత మొక్కలతో పాటు నాలుగు సంవత్సరాలు ఎరువులు కొరకు రైతుబ్యాంకు అకౌంట్‌కి డబ్బులు జమ చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వరి, నసీభజన్ పసు సమర్ధక శాఖ, మార్కెటింగ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## ఏడి భాస్కరరావు

రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజపురం 33/11కె వి ఆవరణమునందు బుధవారం జరగనున్న ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే కోడూరు విద్యుత్ ఏడి భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక రాజంపేట వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నా రని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరవు తున్నారని ఆయన అన్నారు. వినియోగదారులు పరిష్కారం కానీ సమస్యలను వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరిచి పరిష్కార పొందాలని భాస్కరరావు పేర్కొన్నారు.

# రబీ పంటల బీమాపై అవగాహన, శిక్షణ కార్యక్రమం



కురబలకోట,మేజర్ న్యూస్ : ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మదనపల్లి డివిజనులోని ములకల చెరువు, పిటిఎం, కురబలకోట, తంబళ్లపల్లి, రామసముద్రం, నిమ్మనపల్లి మండల ఉద్యాన, వ్యవసాయ సహాయకులకు అంగళ్లులోని మంగళవారం స్థానిక రైతు సేవాకేంద్రం నందు మంగళవారం రబీ సీజన్ 2024-25 టమోటా పంట బీమాపై అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన అధికారి పి.రవిచంద్ర బాబు మాట్లాడుతూ ఉద్యాన పంటలలో టమోటో జిల్లాలో రెండవ ప్రధానమైన పంట రవి సీజనులో టమోటో సాధారణ విస్తీర్ణం 4000 ఎకరాలు కావున అక్టోబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు నాటే టమాటా రైతులకు అండగా నిలవాలని ఉద్దేశంతో ప్రభుత్వం రబీ సీజన్లో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసు కోవా లని పిలుపునిచ్చారు. టమోటా పంటపై బ్యాంకులో పంటరుణం తీసుకున్న రైతులు బ్యాంకులో అంగీకార పత్రాన్ని ఇచ్చినట్లయితే పంట రుణం నుండి బ్యాంకు నేరుగా భీమా ప్రీమియంను చెల్లించుకుంటుందని, అలాగేపంట రుణం తీసుకొని రైతులు నేరుగా స్వచ్ఛందంగా కానీ లేదా కామన్ సర్వీస్ సెంటరులో కానీ రైతు సేవా కేంద్రంలో కానీ భూమి 1బి,ఆధార్,బ్యాంక్ అకౌంట్, పంట ధ్రువీకరణ పత్రం సమర్పించి నమోదు చేసుకోవచ్చని తెలియ జేశారు. మరిన్ని వివరాలకు ఇఫ్కో టోక్యో జిల్లా కో-ఆర్డినేటరుని కానీ లేదా మీ గ్రామ సచి వాలయ రైతు సేవా కేంద్రం సిబ్బందిని గాని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి ఉద్యాన అధికారి ఇ.ఈశ్వర ప్రసాద్ రెడ్డి, ములకల చెరువు ఉద్యాన అధికారి భీమేష్,రైతు సేవా కేంద్రం సిబంది పాల్గొన్నారు.

# నిరంతరం ట్రాఫిక్ సమస్య

## రోడ్డులను ఆక్రమించిన దుకాణదారులు

## పంచాయతీ అధికారులు ఇష్టం వచ్చిన విధంగా అనుమతులు



నందలూరు మేజర్ న్యూస్ : నందలూరు మండలంలోని ప్రధాన రహదారులు మొత్తం కుద్దించుకు పోయాయి. రోడ్లపై వాహనాల సంఖ్య అధికమై పాదాచారులు రోడ్డు దాటాలంటే అఇబ్బందిగా మారింది. బస్టాండ్ కూడలిలో బస్సు దిగి రోడ్డు దాటాలంటే ప్రయాణికులు అవస్థలు అన్నీ ఇన్ని కాదు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు తమ దుకాణాలను పరిధికి మించి రేకులు ముందుకు వేసుకోవడంతో రోడ్డు వెడల్పు తగ్గి పోయింది, దీనికి తోడు ఆటోలో రోడ్డుకి ఇరువైపులా తిరుగుతూ ద్విచక్ర వాహనదారులకు దారి కూడా వదిలే పరిస్థితిలో లేరు. పోలీసులు ఉన్నంతసేపు ట్రాఫిక్ ను నియంత్రిస్తారు, ఆటో వాళ్ళు కూడా వారి పరిధిలో ఉంటారు. పోలీసులు పక్కకు వెళితే ఆటోలదే రోడ్లు అన్న రీతిలో అల్లుకు పోతారు. రేణిగుంట కడప హైవే కావడంతో నిత్యం భారీ వాహనాలతో రోడ్డు రద్దీగా ఉంటుంది. కనీసం రోజుకు కొన్ని వందల వాహనాలు ఈ రహదారికొండ తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు. దుకాణదారులు తమ పరిధినీ దాటి ముందుకు రావడంతో రోడ్డు మరీ చిన్నదిగా కావడం విశేషం. ఒక వాహనం ఆగిందంటే చాలు రోడ్డు మొత్తం వాహనాలతో నిండిపోతుంది. దీనిపైన ఇప్పటికే పలుమార్లు సర్వేలు చేసి దుకాణాల హద్దులను ఏర్పాటు చేస్తామని అటు రెవెన్యూ సిబ్బంది ఇటు పంచాయతీ అధికారులు చెప్పడం అయితే జరిగింది కానీ దానిని అమలు చేయకపోవడం విశేషం. ఉదయం నందలూరు నుండి రాజంపేటకు ఎంతో మంది విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు వెళుతూ ఉంటారు. నందలూరు నుండి కడపకు ఉద్యోగరీత్యా వైద్యపరంగా విద్యాపరంగా కూడా చాలామంది ప్రయాణం చేస్తూ ఉంటారు, అందులో ఒక బస్సు రోడ్డుపై ఆగిందంటే రోడ్డకి ఇరువైపులా వాహనాలు పదుల సంఖ్యలో నిలబడడం వాటి వల్ల విద్యార్థులకు ప్రయాణికులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన పంచాయతీ అధికారులు రెవెన్యూ సిబ్బంది దుకాణదారులు ఎవరైతే తమ పరిది దాటి ముందుకు వచ్చారో వాటిని తొలగించి రోడ్డు వెడల్పును పెంచితే ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా ఉంటాయని స్థానికులు అంటున్నారు. వేచి చూడాలి అధికారులు స్పందిస్తారో విషయాన్ని గాలికి వదిలేస్తారో?

# ర్యాగింగ్ భూతాన్ని సమిష్టిగా తరిమికొడుదాం

## - విద్యార్థులకు మదనపల్లె రూరల్ సీఐ రమేష్ హితవు




కురబలకోట, మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు మంగళవారం యాంటీ ర్యాగింగుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె రూరల్ సీఐ రమేష్ హాజరయ్యారు.ర్యాగింగ్ వల్ల కలిగే తీవ్ర ప్రభావాల గురించి విద్యార్థులను చైతన్యపరచడం క్యాంపస్‌లో గౌరవం మరియు భద్రత యొక్క సంస్కృతిని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టే వాస్తవమన్నారు. ఒకప్పుడు పాఠశాల, కళాశాల అనే బేధం లేకుండా ప్రతి విద్యాలయంలో ఉండేది. దీనికి ఎంతో మంది విద్యార్థులు బలయ్యారు.అందుకే దీన్ని నిరోధించడానికి ప్రత్యేకంగా చట్టాలు సైతం తీసుకొచ్చారన్నారు.ర్యాగింగ్ అనేది కఠినమైన శిక్షలతో కూడిన తీవ్రమైన క్రిమినల్ నేరమని,విద్యార్థులు ఎలాంటి వేధింపులు లేదా బెదిరింపుల పట్ల జీరో-టాలరెన్స్ వైఖరిని అవలంబించాలని ఆయన ఉద్ఘాటించారు. పోలీసులు ఎప్పుడు బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయడానికి చూస్తారన్నారు. అత్యుత్సాహానికి పోయి జైలు పాలు కావొద్దని, జీవితాలను అంధకారం చేసుకోవద్దని, సీనియర్ విద్యార్థులకు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అడ్వైజర్ ఆర్‌అండ్‌డి తులసీరామ్ నాయుడు, ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్ సుబ్బారావు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

## ఎంపిడిఓ ఉపేందర్ రెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ సచివాలయ ఉద్యోగులు మారు మూల గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎంపిడిఓ ఉపేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన మండ లంలోని కన్నెమడుగు, ఎద్దులవారి పల్లి సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సచివాలయ హాజరు రిజిస్టర్ తనిఖీతో పాటు సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలోని గ్రామాలలో ముమ్మరంగా పర్యటించి పారిశుద్ధ్యం, వైద్యం, తాగునీరు, వీధి లైట్లు, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అప్రమత్తంగా ఉండి సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి పథకాలు లబ్ధిదారులకు అందడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార పార్టీల నాయకుల సలహాలు, సూచనలతో కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఈఓ ఆర్‌డి దిలీప్ కుమార్ నాయక్, ఏవో థామస్ రాజా, కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

# వరుస దొంగతనాలతో రెచ్చిపోతున్న కేటుగాళ్లు



రాజంపేట మేజర్‌న్యూస్ రాజంపేటలో బ్యాంకుల బయట పహారా కాస్తు వరుస దొంగతనా లతో రెచ్చిపోతున్న కేటుగాళ్ల దెబ్బకు ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఐడిబిఐ బ్యాంకు వద్ద అక్టోబర్ 20వ తేదీన మాటు వేసిన దొంగలు శ్రీను అనే వ్యక్తి స్కూటీ బైక్ ను ఫాలో చేసి డిక్కీలో ఉన్న 13 తులాల బంగారు నగలు, ఒకటిన్నర లక్ష నగదు కేటుగాళ్లు కొట్టేసినారు.నిన్నటికి నిన్న రాజంపేట మున్సిపల్ ఆఫీస్ వద్ద మరో చోరీ జరిగింది.మన్నూరుకు చెందిన కటారు వెంకట సుబ్బారెడ్డి పోస్ట్ ఆఫీస్లో దాచుకున్న రూ.1.20 లక్షల నగదును డ్రా చేసి ఆ నగదును బైక్ సైడ్ బ్యాగ్లో ఉంచడాన్ని గమనించిన దొంగలు,పన్ను చెల్లించడానికి ఆఫీస్లోకి వెళ్లగా,ఒక దొంగ ఫోన్ మాట్లాడుతూ అతనికి అడ్డు నిలబడగా,మరో దొంగ డబ్బును దొంగిలించాడు.రాజంపేటలో సీసీ కెమెరాల కోసం లక్షలు వసూలు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.సుమారు సంవత్సర కాలం నుంచి అవి పూర్తిగా పాడైపోయినాయి. పోలీసు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ప్రైవేటు సీసీ కెమెరాలపై పోలీసులు ఆధారపడ్డారు. వరుస దొంగతనాలు అరికట్టాలంటే వెంటనే పోలీసు సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపిస్తేనే దొంగలను పట్టుకునే అవకాశం ఉంది.

# జగన్మోహన్ సింగ్ ను కలిసిన పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ 5వ తేదీ విజయవాడలో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు 50 వసంతాల అర్ధ శతాబ్దోత్సవ సభకు విచ్చేసిన అఖిల భారత విద్య హక్కు వేదిక చైర్ పర్సన్ స్వతంత్ర సమరయోధుడైన భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ ని కలిసిన అన్నమయ్య జిల్లా పరిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీతి నాగేశ్వర ఈ మేరకు తెలియజేశారు.

# ప్రీస్కూల్ సైన్స్ ఎక్స్‌పో ద్వారా చిన్నారుల్లో విజ్ఞాన వికాసం : కలెక్టర్ శ్రీధర్







తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ అంగన్వాడి చిన్నారుల్లో ప్రీ స్కూల్ ప్రీ స్కూల్ సైన్స్ ఎక్స్ పో ప్రదర్శనల ద్వారా విజ్ఞానం, అభ్యసన నైపుణ్యం పెంపొందుతుందని అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి సూచించారు. మంగళవారం తంబాలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కేంద్రం లో ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలతో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక పర దర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 30 అంశాల ప్రదర్శన డెమో ప్రదర్శన ఇప్పించారు. విభిన్న మోడల్స్, బాడీ పార్ట్స్, నా కుటుంబం, హెల్పింగ్ పీపుల్, ఆకారాలు, రంగులు, జంతు వులు, పువ్వులు, వాహనాలు, జర్మనేషన్ ప్రాసెస్, హ్యాండ్ వాషింగ్ కార్య క్రమం నిర్వహణతో పాటు వస్తువుల గురించి వాటి రంగులు వాటి ఉపయోగంపై పిల్లల నైపుణ్యాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రశం సించారు. పిల్లలతో కలెక్టర్ వారితో మమేకమై అభిరుచులను వారి ముద్దు ముద్దు మాటలకు ముగ్ధుడయ్యారు. చిన్నారులకు టీచర్ ఒక వస్తువు గురించి చెప్పడం దాని రూపాన్ని బోర్డుపై రాసి అది గుర్తుపట్టు కునేలా బోధిం చాలన్నారు. కేంద్రాల్లో గోడకు వేలాడే ప్లాస్టిక్ బోర్డులు పిల్లల్లో జిజ్ఞాస, అభ్యసన నైపుణ్యం పెంచే ప్రయోగశాలుగా మార్చాలన్నారు. గత పర్య టనలో తంబళ్లపల్లె అంగన్వాడి కేంద్రాలలో బోర్డులు లేవని గమ నించిన కలెక్టర్ ఈ సందర్భంగా కేంద్రాలకు గ్రీన్ బోర్డులు, డస్టర్ చాక్ పీస్ బాక్సులను అంగన్వాడీలకు అందజేశారు. సెంటర్లకు ఎక్కువగా నిరుపేద పిల్లలు వస్తారని వారిలో సమగ్ర అభివృద్ధి జరిగితే వారి భవిష్యత్తు పునాది బలంగా ఉంటుందన్నారు. పిల్లలను ఆటపాటల ద్వారా అందించే ప్రీస్కూల్ విద్యను సమర్థవం తంగా నిర్వహించాలని సూచించారు.

తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టుకు ప్రశంసలు : తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్పో ప్రదర్శన నిర్వహణపై సిడిపిఓ, టీచర్లను, ఆయాలను ప్రత్యే కంగా అభి నందించి తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పనితీరుపై ప్రశంసించారు. అంగన్వాడీ కేంద్రాలలో 100% చిన్నారులు హాజరు ఉండేలా కృషి చేయాలని పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారంలో లోపాలు లేకుం డా చూడాలని మాత శిశు సంరక్షణలో భాగంగా గర్భిణీలకు, బాలిం తలకు పౌష్టికాహారం సకాలంలో అందించాలని హెచ్చరించారు. తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి సెంటర్ల పనితీరు చాలా బాగుందని జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులు తంబళ్లపల్లె ప్రాజెక్టు ను ఆదర్శంగా తీసుకొని చిన్నారుల సంక్షేమంపై కష్టపడి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇంచార్జ్ పీడి రమాదేవి, సిడిపిఓ నాగవేణి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ హరికుమార్, తెలుగుదేశం పార్టీ మహిళా నేత సిద్ధమ్మ, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు, పిల్లలు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కడప కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్




కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి మార్నింగ్ విసిట్ లో భాగంగా పకీరు పల్లె, కొత్త బస్టాండ్, ఐటిఐ సర్కిల్ మరియు మున్సిపల్ గ్రౌండ్ ప్రాంతాలను సానిటేషన్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీ లించారు. పకీరు పల్లె ప్రాంతాన్ని పరిశీలనలో భాగంగా, ఓం శాంతి నగర్ నిరంజన్ నగర్ యొక్క కనెక్టింగ్ రోడ్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో చెత్త కుప్పలు ఎక్కువగా ఉండటం వల్ల, వాటిని వెంటనే తొలగించాల్సిందిగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. చెత్తను వేయడంలో అనుమతుల పాటించకపోతే, లేదా ఆ స్థల యజమానులు పట్టించుకోకపోతే, వారికి జరిమానా విధించడానికి శానిటేషన్ విభా గానికి సూచించారు. అనంతరం, స్మశాన వాటికను పరిశీలించిన కమిషనర్, అక్కడ ప్రజలు నడక మార్గంలో నీరు నిలవకుండా చూసుకోవ డానికి, పిచ్చి మొక్కలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఆ ప్రాంతంలో చెత్త పాయింట్ల శుభ్రతను నిర్ధారించని సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు వార్డు సానిటరీ సెక్రటరీలకు నోటీసు జారీ చేయాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఆదేశించారు. కొత్త బస్టాండ్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్, స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను నాణ్యత లోపాలు లేకుండా తక్షణంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరియు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ విభాగానికి, కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. బస్టాండ్ నందు నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆర్టీసీ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. ఐటిఐ సర్కిల్ ప్రాంతంలో ఉన్న డీసీఎంఎస్ గోడౌన్లను నగరపాలక సిబ్బందితో కలిసి పరిశీలించారు. మున్సిపల్ స్టేడియం నందు జరుగుతున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. ఈ పనులను సమర్థవం తంగా పూర్తి చేసి, రిక్రూట్మెంట్ లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారు లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాప్ రెడ్డి, కృష్ణ, పవన్, శానిటేషన్ సిబ్బంది, ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీసర్లు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియలో వచ్చిన అర్జీలను పరిష్కరించండి

## సమీక్షా సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రీ సర్వే ప్రక్రియలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వెలగపూడి సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, సర్వే శాఖ అధికారులతో సీసీఎల్ఏ జయలక్ష్మి, రీసర్వే ప్రక్రియపై సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్ నుండి కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో 6,860 గ్రామాలలో రీసర్వే ప్రక్రియ పూర్తయిందని, రీసర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాలలో గ్రామసభల ద్వారా వచ్చిన సమస్యలు, అర్జీలపై జిల్లా కలెక్టర్లు, సర్వే శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఇప్పటివరకు జరిగిన గ్రామసభలలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూసర్వే శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదరావు, ఏడి సర్వే భరత్ పాల్గొన్నారు.

# ఓటిపి చెప్పు... గ్యాస్ బండ పట్టు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి దాదాపుగా 50వేల మంది పైబడి వినియోగ దారులు గ్యాస్‌ను వినియోగిస్తున్నారని సమాచారం. గతంలో మున్సి పాలిటీ పరిధిలో కొద్దిపాటిగా సజావుగా గ్యాస్ పంపిణీ జరుగుతు న్నప్పటికీ గ్రామీణ ప్రాంతా లలో సర్వర్ అందుకోగా తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్న మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గ్యాస్ డెలివరీ బాయ్ వచ్చినప్పుడు వారికి మనకు వచ్చిన ఓటీపీ చూపించిన తర్వాతే గ్యాస్ అందజేస్తున్నారన్నారని వారువారు వచ్చే లోపల ఓటిపి టైము అయిపోతే మరల ఓటిపి వచ్చేంతవరకు ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడితే గ్యాస్ వినియోగదారులకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెల పడంతో వినియోగదారులు ఒకేసారి ఆన్లైన్ చేసుకోవడం వల్ల సర్వర్లు బిజీ అవడంతో ఓటీపీ రావడం కష్టతరంగా మారిందని పలువురు తెలి పారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులు ఓటిపి ద్వారాపడుతున్న సమస్యలను గుర్తించి వినియోగదారులకు సులభ తరంగా గ్యాస్ పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

# కడప అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టడంతో పాటు రౌటీ షీట్లను సైతం తెరిచారని మంతి సవితకు తెలిపారు. తనపైనా తప్పుడు కేసుల బనాయించి రాజకీయ వేధిం పులకు పాల్పడ్డారన్నారు. అనంతరం జిల్లాలో పలు సమస్యలను మంత్రి సవిత దృష్టికి టీడీపీ ఎమ్మెల్యేలు తీసుకొచ్చారు. సీనియర్ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దు టూరులో చేనేతల పేరుతో బోగస్ పెన్షన్లు తీసుకుంటున్నారని, వాటిని తొలగించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ, జిల్లాలో కస్తూర్బా విద్యాలయాల్లో ఇటీవల చేపట్టిన నియమ కాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని తెలిపారు. టీడీపీ నాయకుడు రితీశ్ మాట్లాడుతూ, 2014-19లో నీరు-చెట్టు, ఉపాధి హామీ పథకం చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో టీడీపీ నాయ కులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, రౌటీ షీట్లు తెరిచారని, వాటిని తొలగిం చాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, మాధవీరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ నాయకులు నర్సింహాలు, రోశన్న, రితేష్ రెడ్డి, పుల్లయ్య, మడక చక్రధర్, జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇన్చార్జి మంత్రిగా సవిత బాధ్యతల స్వీకరణ**

ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కూటమి నాయకులతో సమావేశం అనంతరం కలెక్టరేట్ చేరుకున్న మంత్రి సవిత ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీఆర్సీ సమావేశంలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
06 - 11 - 2024 బుధవారం

# కార్మికులు ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పిపి కిట్లు పంపిణీ

విధులు నిర్వహించే సమయంలో పిపి కిట్లు తప్పనిసరిగా ధరించాలి
పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి






పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ కార్మికుల భద్రతే లక్ష్యంగా పిపి కిట్లను ధరించి విధులు తప్పనిసరిగా నిర్వహించాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు తో కలిసి ది నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఏకోసిస్టమ్ (నమస్తే) కార్యక్రమంలో భాగంగా సఫాయి కర్మచారి, (సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్) కార్మికులకు ప్రత్యేకంగా పిపిఈ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాముడు మాట్లాడుతూ సఫాయి కార్మచారి కార్మికులు ఆరోగ్యంగా ఉండాలంటే పి పి ఈ కిట్స్ ధరించి విధుల్లో పాల్గొనాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసిన అనంతరం పి పి ఈ కిట్స్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ ఖాదర్ బాషా,కో ఆప్షన్ సభ్యులు చంద్ర మౌళి, పురుషోత్తం డేనియల్, సచివాలయం శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా జలాలతో చది పి రాళ్లచెరువును నింపడం పట్ల సిపిఐ హర్షం

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హర్షం

కమలాపురం, మేజర్‌న్యూస్ : నిత్య కరువులతో వలసలు, ఆత్మహత్యలకు నిలయమైన రాయలసీమ కడప జిల్లాలో కృష్ణానది జలాలను గ్రామస్థాయికి తీసుకురావడానికి కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు పుత్త నరసింహారెడ్డి కృషి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హర్షం వ్యక్తం చేశారు మంగళవారం నాడు స్థానిక చరిపిరాళ్ల వద్ద చదివిరాల చెరువును కృష్ణ నీటితో నింపడం పట్ల సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం వెనుక జలాల నుండి పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా బెనకచర్ల నుండి గండికోట ప్రాజెక్టు తో పాటు జిల్లాలోని వామికొండ సర్వాయి సాగర్ ప్రాజెక్టు నింపి గాలేరు నగరి అసంపూర్తిగా నిలబడినటువంటి పనులు అడవి చెర్లో పల్లె దగ్గర నుండి మగమూరు వంక ద్వారా ఆ పార్టీ నదికి నీటిని విడుదల చేసి వీరపనేనిపల్లి మరి కమలాపురం వల్లూరు మండలాల రైతాంగానికి సాగునీటితో పాటు ప్రజలకు త్రాగునీటి ని అందించడానికి ఈ నీరు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు అంతేకాకుండా కటు ట కొమ్మ ద్వారా చదివిరాల చెరువుకు కృష్ణ నీటిని మళ్లించి చదివిరాల చెరువులను నింపడంతో పాటు చదివిరాల చదువు కింద ఉన్న ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయడం తద్వారా కమలాపురం చెరువును కృష్ణ నీటితో నింపడం ఆనందదాయకమన్నారు రాయలసీమకు కృష్ణా నది జలాలు మళ్లించాలని గండికోట ప్రాజెక్టు నిర్మించాలని నాటి కమ్యూనిస్టుల కళ కమలాపురం ప్రజల చెంతకు చేరడం ఎంతగానో సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు ముందుచూపు కలిగిన కమ్యూనిస్టులు ప్రతి గ్రామానికి కృష్ణ నీటిని అందించాలని లక్ష్యంతోనే కడప జిల్లాకు గుండెకాయ లాంటి గండికోట ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని అప్పటి కమ్యూనిస్టు నేతలు జే వెంకట్రాంరెడ్డి ఎం శివరామిరెడ్డి అబ్దుల్ ఖాదర్ కే సుబ్బన్నలు ఆమరణ నిరాహార దీక్షకు సైతం పూనుకొని ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డంతో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గండికోట ప్రాజెక్టు శంకుస్థాపన చేయడం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే గండికోట ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడం తిరిగి ఆయనే ముఖ్యమంత్రిగా ఉన్న మరోసారి కమలాపురం నియోజకవర్గ నడిగడ్డన కమలాపురం నియోజకవర్గ కేంద్రానికి కృష్ణా నది జరాలు రావడం పట్ల సిపిఐ ఎందుకు కృషిచేసిన స్థానిక శాసనసభ్యులను మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులను అభినందించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ వి.సుబ్బారెడ్డి సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి నాగేశ్వరరావు నాగార్జున రాయప్ప గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌ఏఏసి గ్రేడుపై అవగాహన సదస్సు

పోరుమామిళ్ల రూరల్, మేజర్ న్యూస్ : పోరుమామిళ్ళ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నూతన ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యా పకులతోనూ, విద్యార్థులతోనూ ఎన్‌ఎఏసి గ్రేడుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్వరలో కళాశాలకు న్యాక్ పీర్ టీమ్ విజిట్ ఉందని, కళాశాల లోని అన్ని విభాగాలు ఐదుసంవత్సరాలకు సంబధించిన రికార్డులను సిద్ధం చేసుకోవాలని తెలుపుతూ పలు విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి న కమలాపురం సీఎస్–ఎస్ఆర్ల్ కళాశాల ఐక్యుఏసి కో ఆర్డినేటర్ వినయ్ మాట్లాడుతూ న్యాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ ఎలా సాధించాలో ఏ అంశానికి ఎన్ని మార్కులు ఉంటాయో క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భగా ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ విద్యార్థు లతో సమావేశమై వారికి కలశాలలో కావాల్సిన సౌకర్యాలు తెలుసుకొ న్నారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అందరం కలిసి న్యాక్‌లో మంచి గ్రేడుకై కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటరావు, అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ శ్రీధరమూర్తి, కళ్యాణ్ కుమార్, అందె శ్రీనివాసు లు, హరిబాబు, పర్వీన్, సబిత, గురమ్మ, వై. ఈశ్వరయ్య, నరసింహారెడ్డి, డాక్టర్ నగేష్, మల్లిఖార్జున,శ్రీనివాసులు, నరసయ్య, రవిచంద్ర, నరసింహారెడ్డి. విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలకు ప్రతినిత్యం పరిష్కారమే ధ్యేయంగా ఎంపీ అవినాష్ రెడ్డి పనిచేయడం జరుగుతుందని వైకాపా పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పలు పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల లోని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన ప్రజాధర్బాల్లో పలువురు నాయకులు ప్రజలు పలు వినతులు వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి సానుకూలంగా ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరి సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిష్కమార్గం చూపే విధంగా చర్యలు చేపడతానని వారికి హామీ ఇస్తూ, ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకునికి వైకాపా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ,నగరిగుట్ట భాష, ఓతురు రసూల్, వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చెయ్యండి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్ కుమార్



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నవంబర్ 6వ తేదీ చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని . ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న గత ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన నిధులు 3480 కోట్ల రూపాయలు విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా కనపడింది, ఏ ప్రభుత్వమైన బకాయిలు ఉంచితే నూతన ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని, అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దుచేసి ప్రైవేట్ ఎయిడెడ్ విద్యాసంస్థలో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించే విధంగా ఈ జీవో నెంబర్ ను రద్దు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని, అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కును కాల రాస్తుందని,పరీక్ష విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందని, అలాగే అలాగే ఇంటర్ విద్యార్థులకి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఈ విధంగా కాలేజీలలో హాజరుతో పాటు సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని, అలాగే ప్రభుత్వాలు మారుతున్న హాస్టల్ పరిస్థితి రోజురోజుకి దిగజారుతుంది కాబట్టి వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా యూనివర్సిటీలలో 3220 పోస్టులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి వాటిని వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ గా నవంబర్ 6 వ తేదీ జరిగే చలో కలెక్టర్ ను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్ర వెంకీ తది తరగతులు పాల్గొన్నారు.

# నాగార్జున విశ్వవిద్యాలయ బీవోఎస్ చైర్మన్‌గా డా. మృత్యుంజయ రావు



కడప వైవీయూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయ లలితకళా విభాగం అధిపతి డా. కోట మృత్యుంజయ రావు గుంటూరు నాగార్జున యూనివర్సిటీ, లలిత కళా విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) ఛైర్మన్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ విశ్వవిద్యాలయ కులసచివులు ఉత్తర్వులు జారీ చేశారు. డా మృత్యుంజయ రావుబీవోఎస్ చైర్మన్‌గా రెండేళ్ళు పాటూ పదవి లో కొనసాగుతారు. లలితకళల పై వివిధ అంశాలపై సుమారు 50 కి పైగా జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలను ప్రచురించడంతో పాటు , మూడు పుస్తకాలను ముద్రించారు. లలిత కళా రంగం లో సిలబస్ రూపకల్పన లో విశేష అనుభవం కలిగి పలు రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యశాల లను నిర్వహించారు. ఈయన ఎంపిక పట్ల ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ , ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

## సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : వ్యవసాయ అధికారుల సలహాలు మరియు సూచనలు పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించండి అన్న ఏవి నరసింహారెడ్డి కమలాపురం మండలంలోని గంగవరం మరియు విబరాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆధ్వర్యంలో మినుము,, వేరుశెనగ, వరి, జొన్న పంటలలో సస్యరక్షణ, ఎరువుల యాజమాన్యం గూర్చి రైతులతో చర్చించినారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మినుము పంట ను పరిశీలించి పంట సాగు లో మెళకువలు గురించి రైతులకు వివరించారు.రైతులతో కలసి మినుము పంటను పరిశీలించి అనంతరం పల్లాకు తెగులు నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు.పల్లాకు తెగులు కనిపించిన మొక్కలను గమనించి వెంటనే ఏరి వేసి కాల్చి వేయాలని కోరారు.అలాగే రసం పీల్చే పురుగు ఉధృతి ని అదుపులో ఉంచుటకు ముందు జాగ్రత్తగా వేప నూనె 5యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.అలాగే పసుపు రంగు జిగురు అట్టలను ఒక ఎకరా పొలము లో 10 నుండి15 అట్టలు ఏర్పాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు. అధిక దిగుబడులతోపాటు ఆరోగ్యవంతమైన పంటలను పండించాలంటే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి తెలిపారు. జిగురు అట్టలు వివిధ పంటలలో వాడటం వలన రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని, వీటిని ఉపయోగించడం వలన పురుగు మందుల వాడకాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా లింగాకర్షక బుట్టలను ఉపయోగించి, లద్దె పురుగులు, కాయ తులిచే పురుగులు, పచ్చపురుగులు, కాండం తొలిచేపురుగుల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. వేప గింజల కషాయం తయారీని వివరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ మేలైన రకాలను ఎన్నుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. ప్రతి మూడు పంటలకు 20 కేజీల జింక్ సల్ఫేట్ దుక్కిలో వేసుకోవాలని, వేరుశనగ పూత దశలో ఉన్నప్పుడు 200 కేజీల జిప్సం ను వాడినట్లయితే గింజ నాణ్యతను పెంచుకోవచ్చని తెలిపారు.పొలము పిలుస్తోంది కార్యక్రమంలో ప్రతి రైతు స్వచ్ఛంధముగా పాల్గొని అన్ని విధాలా అవగాహన పొందాలని తెలిపారు.పియం కిసాన్ ఈ కేవైసి కానీ రైతులు ఈ కేవైసి చేయించుకోవాలని కోరారు.బ్యాంక్ ఖాతాకు మరియు ఆధార్ నెంబరుకు యన్.పి.సి.ఐ. లింక్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి, గంగాదేవి, సోనీ,మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు విజయవాడలో కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం

## జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి



కడప సిటి మేజర్ న్యూస్: ఈనెల 7 వతేదీ గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం విజయవా డలోని ఆంధ్ర రత్న భవన్‌లో జరుగనుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి తెలిపారు ఈ సమావేశం రేపు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడు తుందని చెప్పారు. ఈ సమీక్షలో ఏఐసీసీ, పీసీసీ నాయకులు, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, శాసనసభ నియోజకవర్గాల నుండి పోటీ చేసిన అభ్యర్థులు, మండల అధ్యక్షులు, ఫ్రంటల్ ఆర్గనైజే షన్‌లు, మహిళా నాయకు రాళ్ళు పార్టీ కార్యకర్తలు పాల్గొనను న్నారని ఆమె పేర్కొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపే తం, అభిప్రా యాలు, సూచ నలు 2029 ఎన్నికల విజయ లక్ష్యాలపై దృష్టి సారించనున్నారని తెలిపారు

# మహిళలపై జరుగుతున్న హింసకాండ ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి

## హ్యూమన్ రైట్స్ సభ్యులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై జరుగుతున్న హింసకాండ పై ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రతిరోజు రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట మహిళలపై హత్యాచారాలు జరుగుతున్నాయని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు పోరుమామిళ్లలో విలేకరుల సమావేశంలో తెలిపారు. కావున ప్రభుత్వం సరైన రాజ్యాంగాన్ని తీసుకొచ్చి దోషులకు కఠినమైన శిక్షలు అమలు చేయగలిగినప్పుడే ఈ సమాజంలో మహిళలు నిర్భయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు పథకాలపై ఉన్న శ్రద్ధ మహిళల పైన శ్రద్ధ చూపించడం లేదన్నారు. చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా కడప జిల్లాలో ఇలా చెప్పుకుంటూ వెళితే మహిళలపై ఎన్నో నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి కాబట్టి ఇప్పుడైనా ప్రభుత్వం నిద్రలేచి సరైన జీవోలు అమలు చేసి ముందుకెళ్లాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు చీఫ్ గంగన్న . పబ్లిసిటీ ఆఫీసర్ ఫణి రావు . ఆఫీస్ సెక్రటరీ సుమంత్ రెడ్డి . సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# పాము కాటుకు గురైన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు

## జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: కొండాపురం గురుకుల పాఠశాలలో పాము కాటుకు గురైన విద్యార్థినిల కు ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని విధులపట్ల నిర్లక్షంగా వ్యవహ రించిన సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవా లని, జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సవిత విద్యార్థినిలను పరామర్శించ పోవడం దారుణమని ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్తెలిపా రు.మంగ ళవారం స్థానిక ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యాలయంలో అయన మాట్లా డుతూ కొండాపు రం గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థు లను పాము కాటు వేస్తే వెంటనే స్పందించి హాస్పిటల్ కు తరలించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న పాఠశాల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులను సకాలంలో హాస్పిటల్ లో చేర్పించ కుండా విషయం బయటకి రాకుం డా రహస్యంగా ఉంచేందుకు సిబ్బంది ప్రయత్నించడం దారుణ మన్నారు. పరిసరాలను పరిశుభ్రం గా ఉంచకుండా విషపురుగులు విద్యార్థుల రూముల్లో సంచరి స్తుంటే సిబ్బంది ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ పాలన సాగుతోంది

## చేనేత జౌళి శాఖా, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోంద ని.. ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని.. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు ఎం.వి. రామచంద్రా రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డా.దాసరి సుధా, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడు తూ... గత చరిత్ర చూస్తే 2014-19 లో రాష్ట్రంలో ఎక్కువ శాతం రోడ్లు వేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికి దక్కుతుందని, గత ప్రభుత్వ పాలనలో రోడ్లను పట్టించుకోలేదని చెప్పారు. జిల్లాలో ఏదైనా కల్వర్టులు, బిడ్జిల మరమ్మత్తులు ఉంటే వెంటనే వాటికి ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. సంక్రాంతిలోగా నాణ్యతగా పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా వివిధ పథకాల కింద జరుగుతున్న పనుల వివరాలను అధికారులు అడిగి తెలుసుకొని తగు సూచనలు జారీ చేశారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. కడప రిమ్స్ లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే.. పిహెచ్ సి లలో వైద్య సేవలు విస్తృతం చేయాలని కోరారు. అలాగే.. ఇటీవల రిమ్స్ లో ఒక ఇనాగరేషన్ ప్రోగ్రాంకు వైద్యనారోగ్య శాఖామంత్రి హాజరైన సందర్భంలో రిమ్స్ నిర్వాహకులు ప్రోటోకాల్ పాటించలేదని.. మంత్రికి ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన ఇంచార్జి మంత్రి వెంటనే యాక్షన్. తీసుకోవాలని. ఇంచార్జి కలెక్టర్ కు సూచించారుఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరు లు పాల్గొన్నారు.